తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
11 అక్టోబర్ 2025
పేజీలు : 8

## ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ
# పెద్దపల్లి పట్టణం పూర్తిస్థాయిలో అభివృద్ధి

### అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు

**పెద్దపల్లి,అక్టోబర్ 10(జనంసాక్షి) :**
పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి చౌరస్తా నుండి చీకురాయి మొదటి రైల్వే గేటు వరకు జరుగుతున్న డబల్ రోడ్డు పనులను శు క్రవారం పెద్దపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మరియు స్థానిక నాయకులతో కలిసి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి పట్టణంలోని చౌరస్తా నుండి మొదటి రైల్వే గేట్ వరకు డబల్ రోడ్డు నిర్మాణ పనులు దాదాపు 3.5 కోట్ల రూపాయలతో పనులు మొదలు పెట్టడం జరిగిందని మరోవైపు డ్రైనేజ్ నిర్మాణానికి 40 లక్షల రూపాయలు వెంచించడం జరుగుతుందని మొత్తం నాలుగు కోట్ల రూపాయలతో పెద్దపల్లి పట్టణానికి ముఖద్వారంగా ఈ యొక్క రోడ్డు నిర్మించడం జరుగుతుందని ఓదెల,కాల్వ శ్రీరాంపూర్ నుండి వచ్చేందుకు వీలుగా మూలసాల,భోజన్నపేట నుండి పెద్దపల్లి వచ్చే వారికి సులువుగా ఉంటుందని ఈ డబల్ రోడ్డు పనులు దశలవారీగా పూర్తి చేయడం జరుగుతుందని ఇప్పటివరకు పెద్దపల్లి పట్టణంలో 40 కోట్ల పనులు దాదాపు పూర్తి కావస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లికి పర్యటనకు వచ్చినప్పుడు 15 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అట్టి పనులను త్వరలో ప్రారంభిస్తామని అలాగే



ముఖ్యమంత్రి మరొక్క 50 కోట్ల రూపాయలు అడగడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించారని నిధులు రాగానే పెండింగ్ ఉన్న పనులు పూర్తి స్థాయిలో పమొదలుపెట్టడం జరుగుతుందని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేతుల మీదుగా శంకుస్థాపన చేసుకున్నటువంటి పెద్ద మసీద్ వద్ద ఆర్డిఓ ఆఫీసులో 10 లక్షల లీటర్ల సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంక్ మరియు చందపల్లిలోని డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 5 లక్షల లీటర్ల సామర్థ్యం గల నూతన వాటర్ ట్యాంకులు నిర్మించడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణ ప్రజలకు తాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని పెద్ద మసీద్ వద్ద నిర్మిస్తున్న వాటర్ ట్యాంక్ పనుల నేపథ్యంలో కొంత తాగునీటికి ఇబ్బందులు వస్తాయని దయచేసి పెద్దపల్లి పట్టణ ప్రజలు సహకరించాలని అన్నారు అలాగే పెద్దమ్మ నగర్ నుండి షమీం కిరాణం వరకు అదేవిధంగా తెలుగువాడ స్మశానవాటిక నుండి చందపల్లి కెనాల్ వరకు డివైడర్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందని త్వరలోనే డివైడర్ల మధ్యన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని పెద్దపల్లి పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసుకోవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని వారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మున్సిపల్ ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్, వినయ్,కిరణ్ మున్సిపల్ సిబ్బంది మాజీ కౌన్సిలర్లు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.



## అథ్లెటిక్స్ పోటీలలో బంగారు పతకాలు
# సాధించిన ఐపిఎస్ విద్యార్థులు

### ✧ అభినందించిన మాటేటి కృష్ణప్రియ సంజీవ్ కుమార్

**సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) :**
జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో బుధవారం జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్.జి. ఎఫ్.ఐ) ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో 14 సంవత్సరాల బాలుర విభాగంలో ఏం సంప్రీత్ 100, 200 మీటర్ల పరుగు పందెంలో గోల్డ్ మెడల్ జి హర్షవర్ధన్ 600 మీటర్ల పరుగు పందెంలో సిల్వర్ మెడల్ సాధించారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారు. పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని, శారీర దారుఢ్యానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శివ, సతీష్,మమత పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం

**సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) :**
సుల్తానాబాద్, మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులు శనివారం ఉదయం 9 :30 గంటల నుండి మధ్యాహ్నం 11:00 గంటల వరకు విద్యుత్ సబ్ స్టేషన్ ల మరమ్మత్తుల దృష్ట్యా, విద్యుత్ అంతరాయం కలుగుతుందని సుల్తానాబాద్ పట్టణంతోపాటు నారాయణపూర్,ప్రజలు సహకరించాలని,ఏ ఈ కిషోర్ విజ్ఞప్తి చేశారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో
# 42 మందికి కోర్టు శిక్షలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనంసాక్షి)**
జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణంగా మారుతోంది. కొంత మంది మద్యం మత్తులో వాహనం నడిపి స్వయంగా ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతుండగా, మరి కొందరి నిర్లక్ష్యం కారణంగా నిరపరాధులు ప్రాణాలు కోల్పోతున్నారు. ఇలాంటి ఘటనల వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా, భావోద్వేగంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయి. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహన దారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. ఈ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 42 మందికి శిక్షలు విధించింది. దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 4 గురికి జైలు శిక్ష 1000 జరిమానా ఒక్కోరికి కామారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఇద్దరికి జైలు శిక్ష 1000 జరిమానా ఒక్కోరికి సదాశివనగర్ పోలీస్ స్టేషన్ లో ఒక వ్యక్తికి 1 రోజు జైలు 1000 జరిమానా మాచారెడ్డి పోలీస్ స్టేషన్ లో ఒక వ్యక్తికి 1 రోజు జైలు 1000 జరిమానా మిగతా 6లో

## ఎసిబికి పట్టుపడిన
# పంచాయతీ కార్యదర్శి అనిల్

### ఇందిరమ్మ పథకం లబ్ధిదారుని దగ్గర పదివేలు లంచం డిమాండు



**గంగాధర జనంసాక్షి:**
మధురానగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ ఇందిరమ్మ పథకం లబ్ధిదారుని నుండి పదివేలు రూపాయలు లంచం తసు కొంటూండగా ఎసిబి అధికారులు పట్టుకున్నారు. ఎసిబి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు బిల్లు ఇప్పించాలని లబ్ధిదారుడు పంచాయతీ కార్యదర్శిని అనీల్ ను అడుగగా నెల రోజుల నుంచి జరుపుతూ పదివేల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు దీంతో లబ్ధిదారుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించారు శు క్రవారం లబ్ధిదారుల నుంచి పదివేల రూపాయలు తీసుకుంటుండగా వల పన్ని అధికారులు పంచాయతీ కార్యదర్శి అనీల్ ను పట్టుకుని అదుపులోకి తీసుకుని సంబంధిత పత్రాలు రికార్డులు స్వాధీనం చేసుకొని రిమాండుకు పంపిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, దీపావళి పండుగ సందర్భంగా టపాసుల దుకాణాల పర్మిషన్ విషయంలో గాని, ఇతర గవర్నమెంట్ అధికారులు లంచం అడిగినట్లయితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు ఫోన్ చేయాల్సిందిగా ఏసిబి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు.

## బద్దిపల్లిలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించిన సుడా చైర్మన్

**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 10 (జనంసాక్షి):**
బద్దిపల్లి ఇందిరమ్మ కాలనీ నుండి వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే రోడ్డులో , ఆలయం పైన సుడా నిధులు పది లక్షలతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... స్థానిక నాయకుల, ప్రజల కోరిక మేరకు పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని సుడా నిధులతో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని ఇవే కాకుండా ఇతర నిధులతో కూడా పనులను వేగవంతం చేస్తూ ఒకవైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంజాల స్వామి గౌడ్, కోడూరి శ్రీనివాస్ గౌడ్, ఉప్పు తిరుపతి, బత్తిని గణేష్, మునిగాల శ్రీనివాస్, భూపతి, తాండ్ర రాజు, సందీప్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# పురుమల్ల దంపతుల జన్మదిన వేడుకలు



**కరీంనగర్ జిల్లా బ్యూరో, అక్టోబర్ 10 (జనంసాక్షి):**కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పురుమల్ల శ్రీనివాస్ , వారి సతీమణి, తాజా మాజీ జడ్.పి.టి.సి.పురుమల్ల లలిత జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం రోజు కరీంనగర్ పట్టణం లో వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కరీంనగర్ గీతా భవన్ చౌరస్తా వద్ద , పురుమల్ల శ్రీనివాస్ కార్యాలయంలో జరిగిన ఈ వేడుకల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా అభిమానులు కేక్ కట్ చేస్తూ, పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల్లో కనిపించిన ఉత్సాహం, కార్యకర్తలలో వ్యక్తమైన ఆనందం పురుమల్ల శ్రీనివాస్ ప్రజానీకానికి దగ్గరైన నాయకత్వాన్ని స్పష్టంగా ప్రతిబింబించాయి. పార్టీ నాయకులు మాట్లాడుతూ, పురుమల్ల శ్రీనివాస్ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి, సేవా భావంతో పని చేస్తూ, ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆయన సతీమణి పురుమల్ల లలిత ప్రజల సమస్యలను పరిష్కరించడంలో, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఈ వేడుకల ద్వారా పురుమల్ల శ్రీనివాస్ మంచితనం, ప్రజల పట్ల ఉన్న ఆప్యాయత, సేవాభావం, నాయకత్వ నైపుణ్యం మరొక్కసారి వెలుగులోకి వచ్చాయి. ప్రజల్లో, కార్యకర్తల్లో ఈ నాయక దంపతుల పట్ల ఉన్న అభిమానమే ఈ వేడుకల ఘనతకు నిదర్శనం అని అందరూ ఏకమతమయ్యారు.ఈ కార్యక్రమంలో పర్వతం మల్లేశం, బాలబద్రి శంకర్, బీరం ఆంజనేయులు, కందుల సాగర్, సాయిల్ల రవి, దాసరి సతీష్, హసీనా, భార్గవి, గంగయ్య గౌడ్, ఎట్టెపు వేణు, అలాగే కార్యకర్తలు, ప్రజలు, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యారిమి షరీఫ్ జెండా పండుగ కొరకు నిర్మాణ పనులు చేపట్టండి కమిషనర్‌కు వినతి పత్రం సమర్పించిన 3వ వార్డు ప్రజలు



**జమ్మికుంట,అక్టోబర్ 10 (జనం సాక్షి)** :జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్న పల్లె మూడవ వార్డులో గత కొద్ది సంవత్సరాలుగా ముస్లింల పవిత్రమైన గ్యారిమి షరీఫ్ జెండా పండుగను రామన్న పల్లె సర్వే నెంబర్ 393,లో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు.ఈ పండుగలో ముస్లిం మైనార్టీలే కాకుండా మూడవ వార్డు రామన్న పల్లె ప్రజలు కూడా భక్తిశ్రద్ధలతో పాల్గొంటుంటారు. ఈ గ్యారిమీ షరీఫ్ జెండా పండుగ కొరకు భక్తులు అధిక సంఖ్యలో వస్తుండే క్రమంలో కనీస సౌకర్యాలు చుట్టూ ప్రహరీ గోడ,గద్దెలు, టైల్స్, హైమాస్క్ లైట్లు, సీసీ రోడ్డు,వంటి నిర్మాణాలు చేపట్టాలని దీనికి ప్రభుత్వం తరఫున తక్షణ సహాయం అందించాలని రామన్నపల్లె మూడవ వార్డు ప్రజలు, ముస్లిం మైనార్టీ నాయకులు శుక్రవారం రోజున జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం సమర్పించారు.గతంలో కూడా ఎన్నో వినతి పత్రాలు అందించినప్పటికీ అధికారులు అభివృద్ధికి తోడ్పడలేదని ఇకనైనా మాపై దయతో కనీస సౌకర్యాలు కల్పించాలని వేడుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రామన్న పల్లె మూడో వార్డు ప్రజలు, ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం

**మంథని, (జనంసాక్షి) :** నాయి బ్రాహ్మణ సేవ సంఘం భవనం నిర్మాణం కోసం రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు 20 లక్షల రూపాయలు సాంక్షన్ చేయించడం జరిగింది. ఇందుకు కృతజ్ఞతగా నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో దుద్దిల్ల శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి మంథని నియోజకవర్గ నాయి బ్రాహ్మణ సేవ సోదరులు కాంగ్రెస్ పార్టీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్, నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు గొల్లపల్లి రాయమల్లు, మంథని సీనియర్ నాయకులు మంథని వేణుగోపాల్, మంథని రామ్ చందర్, విష్ణుభక్తుల రఘు, మంథని రమేష్, మంథని సతీష్, విష్ణు భక్తుల భాను, మంథని లక్ష్మణ్, మంథని సాగర్, మంథని శ్రీనివాస్, మంథని కిషన్, మంథని సదాశివ్, మంథని సది, సమ్మెట చంద్రశేఖర్, మంథని సాయికుమార్, మంథని సూరి, మంథని ప్రదీప్, అడ్డూరి సాయి కిరణ్, అడ్డూరి చరణ్, మంథని వంశీ, మంథని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సాందీపని జూనియర్, డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని జూనియర్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ నాగరాణి, జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష, జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ, సాందీపని డిగ్రీ కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ మనోజ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా పరీక్షా సమయంలో సన్నద్ధం కావాలని, టీనేజ్ లో వచ్చే అవరోధాలను అధిగమించాలని తద్వారా మానసిక ఆరోగ్యం ప్రశాంతంగా ఉండటమే కాకుండా చదువుపై ఎక్కువ దృష్టి పెట్టె ఆలోచన తీరు మారుతుందన్నారు. పరీక్ష కాలంలో విద్యార్థులు ఆందోళనకు గురవుతూ సరైన విధంగా పరీక్షలు రాయలేని కారణంగా ఫెయిల్ అవ్వడం జరుగుతుందని, దానికి ఏమాత్రం కృంగిపోకుండా విద్యార్థులు మరల ప్రయత్నించాలే కానీ ఆత్మహత్య ప్రేరేపిత ఆలోచనలకు లోను కావద్దని సూచించారు. ముఖ్యంగా సమాజంలో ప్రతి చిన్న విషయానికి చిన్న పిల్లల నుండి మొదలుకొని వృద్ధుల వరకు మానసిక ఆందోళనలకు, నిరాశ,నిస్పృహలకు గురై తమ జీవితాలను వృధా చేసుకుంటున్నారని పేర్కొన్నారు. విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలు ఎదురైన తమను సంప్రదించాలని తెలిపారు.ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ,జిల్లా సీనియర్ సివిల్ జడ్జి నాగరాణి మాట్లాడుతూ విద్యార్థులు ఎటువంటి మాదక ద్రవ్యాలకు విద్యార్థులు బానిస కావాద్దని, విద్యార్థులు తమ జీవితాలను పాడు చేసుకోకుండా, తల్లిదండ్రులు కలలు కంటున్న లక్ష్యం కోసం శ్రమించాలని సూచించారు. మొబైల్ ఫోనులను విద్యార్థులు సాధ్యమైనంతవరకు దూరం పెట్టాలని అన్నారు. విద్యార్థులలో మానసిక ఆరోగ్య దృఢత్వాన్ని నింపడం కోసం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ముందుందని పేర్కొన్నారు. సాందీపని విద్యా సంస్థల ద్వారా 5సం.ల నుండి జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టడంపై ప్రశంసించారు.అనంతరం జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శిరీష విద్యార్థుల చేత మాదకద్రవ్యాలు నిరోధానికి, మానసిక ఆరోగ్య సంరక్షణకు విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సాందీపని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సాయిబాబా, జిల్లా సైకియాట్రిక్ సోషల్ వర్కర్ డా.రాహుల్, హెల్త్ ఎడ్యుకేటర్ సిద్దార్థ్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ తీర్మానాన్ని పార్లమెంట్ చట్టం చేయాలి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో అక్టోబర్ 10 (జనం సాక్షి)** :రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు కోసం తెచ్చిన జీవో నెంబర్ 9ని మరియు స్థానిక ఎన్నికలను నిలుపుదల చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఇచ్చినటువంటి ఆర్డర్ కు ప్రధానంగా బిజెపి వైఖరి కారణమని సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. గత ఫిబ్రవరిలో రాష్ట్ర అసెంబ్లీలో 42% బిసి రిజర్వేషన్లు అమలు జరపాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం తమ రాజకీయ విధానంలో భాగంగా బిజెపి ఇతర ప్రభుత్వం ఉన్న రాష్ట్రాలలో వారు నిర్ణయాలను అమలు జరపటంలో నిర్లక్ష్యం వహించడం జరుగుతుందని, దానిలో భాగంగానే రాష్ట్ర అసెంబ్లీ తీర్మానాన్ని రాష్ట్రపతి ఆమోదం పొందకుండా కాలయాపన చేస్తూ తెలంగాణలో బీసీ రిజర్వేషన్లను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. అదేవిధంగా 50% రిజర్వేషన్ల కోటాను ఎత్తివేస్తూ అసెంబ్లీ తీర్మానాన్ని రాష్ట్ర గవర్నర్ కు పంపిన దాన్ని కూడా ఆమోదింప చేయకుండా తెలంగాణ పట్ల బిజెపి కక్ష సాధిస్తున్నదని, ఈ రాష్ట్రం నుండి ప్రధానంగా నిజామాబాద్ జిల్లా నుండి ఎన్నికైనటువంటి పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్, కేంద్ర మంత్రులుగా ఉన్న జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వాన్ని ఒప్పించి బీసీ రిజర్వేషన్ల చట్టాన్ని ఆమోదింప చేయకుండా రాష్ట్ర ప్రభుత్వాన్ని తప్పు పట్టటమే పనిగా పెట్టుకున్నారని ఇది పూర్తిగా ద్వంద వైఖరిని తెలియజేస్తుందని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం పంపిన తీర్మానాన్ని ఆమోదించి రాష్ట్ర ప్రజల కోరిక అయినటువంటి రిజర్వేషన్ల అమలును జరిగేటట్టు చూడాలని లేనియెడల బిజెపికి రాష్ట్ర ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. మెజార్టీ ప్రజల అభిప్రాయానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించటం సరైనది కాదని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, జిల్లా కమిటీ సభ్యులు సుజాత పాల్గొన్నారు.

# భర్త ముందే చేయి పట్టుకొని పెళ్లి చేసుకుంటానని బెదిరించిన వ్యక్తి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)**ఆస్తిపై కన్నేసి అక్రమ సంబంధం పెట్టుకొని భర్త ముందే చేయి పట్టుకొని నిన్ను పెళ్లి చేసుకుంటా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నన్ను ఎవరు ఏమి చేయరనీ గొల్లపల్లి గ్రామానికి చెందిన రుద్ర బోయిన అంజయ్య అన్నాడని గొల్లపల్లి గ్రామానికి చెందిన భార్యాభర్తలు జీర్ల సాయిలు సుమలతలు ఆవేదన వ్యక్తం చేశారు..ఈ సంఘటన కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం నిన్న గొల్లపల్లి గ్రామ శివారులో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామానికి చెందిన భార్య భర్తలు జీర్ల సాయిలు భార్య సుమలత మీడియాతో మాట్లాడుతూ నిన్న ఉదయం భార్యాభర్తలము కలిసి కామారెడ్డికి పని కోసం గొల్లపల్లి గ్రామం నుండి బైక్ పై వెళుతుండగా గొల్లపల్లి గ్రామ శివారులో ఎదురుగా వస్తున్న రుద్ర బోయిన అంజయ్య భర్త ముందే భార్య చేతును పట్టుకొని నిన్ను పెళ్లి చేసుకుంటా, నీ ఆస్తి మొత్తం నాకు కావాలి అంటూ ఇష్టం వచ్చినట్లు కొట్టడమే కాకుండా బూతు మాటలు తిడుతూ ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అన్నాడని , అతనితో గత రెండు మూడు సంవత్సరాల క్రితం కూడా గొడవలు కూడా కావడం జరిగిందని అప్పటినుండి ఎవరి జోలికి , ఎవరు వెలవద్దని నలుగురు సమక్షంలో పేపర్ కూడా రాసుకోవడం జరిగిందని, కావాలని నిన్న మళ్ళీ గొడవ పడడం జరిగిందని, మా యొక్క ఆస్తి పైన అతను కన్నేసి ఆస్తికోసం మా భార్య భర్తలను చంపుతానని బెదిరిస్తున్నాడని అతనితో మాకు ప్రాణహాని ఉందనీ, భార్యాభర్తల మధ్యల చిచ్చు పెడుతున్న రుద్రబోయిన అంజయ్య పైన కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

# కోనుగోల్లు పారదర్శకంగా సాగేనా



**కొనుగోలు కేంద్రాల్లో వసతుల కల్పనకు రైతుల వినతి**

**పిఎసిఎస్ కొనుగోలుకు 9 కేంద్రాలకు అనుమతి**

**మరో అవకాశం కోసం కలెక్టరేట్‌కు గ్రామ ఐక్య సంఘం అధ్యక్షులు**

**ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 10, (జనంసాక్షి) :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గత రబీ సిజన్‌లో మండలంలో అన్ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాలకు కేటాయించడం కొన్ని కేంద్రాల్లో ఏ వివాదం లేకుండా కొనుగోలు విజయవంతంగా పూర్తి చేసినప్పటికి కొన్ని కేంద్రాల్లో మాత్రం వెయిట్‌లాస్ కింద అధిక తుకంపై విమర్శలు కూడా వచ్చాయి. ఈ సారైనా వరి ధ్యానం కొనుగోలు పారదర్శకంగా సాగుతాయా అంటూ కొందరు రైతులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ హరిత ఆదేశానుసారం కొన్ని కొనుగోలు కేంద్రాలను సహకార సంఘాలకు కేటాయిస్తూ నిర్ణయం జరిగింది. 9 సెంటర్లలో పిఎసిఎస్ కొనుగోల్లు అక్కపల్లి, బండలింగంపల్లి, దుమాల, గొల్లపల్లి, గుండారం, కిషన్‌దాస్‌పేట, కోరుట్లపేట, నారాయణపూర్, తిమ్మాపూర్ కొనుగోలు కేంద్రాలు సహకార సంఘాలకు కేటాయించినట్లు ఆదేశాలు వచ్చినట్లు, ఏపిఎం నర్సయ్య తెలిపారు. అగ్రహారం, అల్మాస్‌పూర్, బాకుర్‌పల్లి తండా, బండలింగంపల్లి, బొప్పాపూర్-1, బొప్పాపూర్-2, బుగ్గరాజేశ్వర తండా, హరిదాస్‌నగర్, కిష్టునాయక్ తండా, పదిర, పోతిరెడ్డిపల్లి, రాగట్లపల్లి, రాజన్నపేట కొనుగోలు కేంద్రాలు ఐకేపికి కేటాయించినట్లు ఏపిఎం తెలిపారు. మరో అవకాశం కోసం వివో అధ్యక్షురాల్లు కొందరు గ్రామైఖ్య సంఘం అధ్యక్షురాలు మరోమారు తమకు వరిధాన్యం కొనుగోలు నిర్వహణకు అవకాశం ఇవ్వాలని కలెక్టరేట్‌కు వెళ్లారు. కొన్ని కేంద్రాల్లో తూకం నిర్వహణ సరిగా జరిగినప్పటికి కొన్ని ఒకటి రెండు కేంద్రాలు మాత్రం రైతుల పట్ల అశ్రద్ధ చూపినట్లు కొందరు రైతులు ఆరోపిస్తున్నారు. గతంలో ఓ కొనుగోలు కేంద్రంలో సరైన విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయకుండా, పొల్లుపట్టే జాలీలు తెప్పించకుండా రైస్ మిల్లర్లకు ప్రయోజనాలు చేకూర్చెలా వెయిట్ లాస్ కింద అదనపు తూకం పెట్టేందుకు తీసుకున్న నిర్ణయంలో కొందరు రైతులు అసహనం వ్యక్తం చేశారు. సదరు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు ప్రారంభించిన రోజు బ్యాగుకు 40 కిలోల 750 గ్రాముల కంటే అదనంగా పెట్టకూడదని చెప్పిన అధికారులు, నాయకులు తీరా కొనుగోలు ప్రారంభం అయిన తర్వాత వెయిట్ లాస్ కింద ఒక్కో బ్యాగుకు నిర్వాహకులు 42 కిలోల 3 వందల గ్రాములు రైతుల చేత పెట్టించారు. అదే గ్రాంలో మరో కొనుగోలు కేంద్రంలో ఒక్కో బ్యాగుకు 42 కిలోలు పెట్టినప్పటికి వరిని పట్టించుకోకుండా వారికంటే అదనంగా తూకం వేయించారనే విమర్శలు వచ్చాయి. దీంతో కొందరు రైతులు నిరసన తెలిపిన నేపథ్యంలో కొనుగోల్లు పూర్తయ్యే చివరి దశలో 42 కిలోలు పెట్టారు. అప్పటి వరకు 42 కిలోల 3 వందల గ్రాములు పెట్టిన రైతులు తమకు జరిగిన నష్టాన్ని ఎవరు భరిస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేవిధంగా మరో గ్రామంలోని కొనుగోలు కేంద్రంలో సైతం వెయిట్ లాస్ కింద ఏకంగా 43 కిలోలు పెట్టించారనే ఆరోపణలు వచ్చాయి. మండలంలో 9 కొనుగోలు కేంద్రాలు సహకార సంఘాలకు కేటాయిస్తూ నిర్ణయం రాగా అన్ని కొనుగోల్లు కేంద్రాల్లో కొనుగోల్లు పారదర్శకంగా ఉండాలని తమ కష్టానికి నష్టం రాకుండాచూడాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సారైనా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం పొల్లు పట్టేందుకు జాలీలు, టార్పాలిన్ కవర్‌లు, మాశ్చర్ యంత్రాలు, తాగేందుకు మంచినీరు, టెంట్, జాలీలు పట్టేందుకు విద్యుత్ సరఫరా సరిగా ఉండేట్లు చూడాలని పలువురు రైతులు కోరారు.

## జీవో ద్వార బీసి రిజర్వేషన్లు ఇస్తే చట్టబద్ధత ఉండదు అని తెలిసి కూడా జవో తెచ్చారు



ఎల్లారెడ్డిపేట, అక్టోబర్ 10, (జనంసాక్షి) : రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తలా తోక లేని ప్రభుత్వం అని మరోసారి నిరూపితం అయ్యిందని, జీవో ద్వారా బిసి రిజర్వేషన్లు ఇస్తే చట్టబద్దత ఉండదని తెలిసి కూడా జీవో తెచ్చారని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు అందె సుభాష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి కార్యాలయంలో మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అందె సుభాష్ మాట్లాడుతూ స్థానిక ఎన్నికలు వస్తున్నాయని వాటిపైన సంపూర్ణమైన అవగాహనతోటి బిఆర్ఎస్ పార్టీ ముందుకు పొంతుందన్నారు. రాజన్నసిరిసిల్ల జిల్లాతో పాటు తెలంగాణ మొత్తం కూడా బిఆర్ఎస్ పార్టీ జడ్పిటిసి, ఎంపిటిసి స్థనాలను కైవసం చేకుంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అతి తక్కువ సమయంలో సంవత్సరం కాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలకు విసుగువచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న గమనకాండనను ప్రజలు ఎలుగెత్తి చూపి బయటకు వచ్చి ధర్నాల రూపంలో నిరసన కార్యక్రమాలు చేసిన సందర్భం తెలంగాణలో జరిగిందన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతోటి పచ్చి అబ్బాలతోటి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డికి ప్రజలు ఎప్పుడోప్పుడో కర్రకల్చి వాతపెట్టడానికి చూస్తున్నారన్నారు. వారు ఇచ్చిన హామి ఒక్కటి కాదు 420 హామిలతోటి ప్రభుత్వం గద్దెనెక్కిరన్నారు. మహిళలకు, వృద్దులకు, వితంతులకు పెంచన్‌లు పెంచి ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. చదువుకునే విద్యార్థులకు స్టైఫైండ్, స్కాలర్‌షిఫ్, స్కూటిలు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. బతుకమ్మ పండుగకు ఆడబిడ్డలకు చీరలు కూడా పంచలేదన్నారు. రాబోయే రోజుల్లో కేసిఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, ప్యాక్స్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, శ్రీనివాస్, మీసం రాజం, బండారి బాల్‌రెడ్డిలు పాల్గొన్నారు.

# ట్రస్మా అధ్యక్షుడికి ఉపాధ్యాయుల అభినందనలు



**ఆర్మూర్,అక్టోబర్ 10(జనంసాక్షి):** ఆర్మూర్ పట్టణానికి చెందిన శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ టస్మా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైనందున పాఠశాల ఉపాధ్యాయ బృందం పుష్పగుచ్చాన్ని ఇచ్చి సత్కరించి అభినందించారు.పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్య రంగంలో నాణ్యమైన విద్యను అందించడంలో పాఠశాల వ్యవస్థాపకులు,కరస్పాండెంట్ సుందర్ ఎల్లప్పుడూ ముందుంటారన్నారు.టస్మా జిల్లా అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆయన కృషి, నిబద్ధతకు లభించిన గౌరవమని ఉపాధ్యాయులు చెప్పారు. పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ గారు మాట్లాడుతూ టస్మా వేదికగా జిల్లా స్థాయిలో విద్యా ప్రమాణాల అభివృద్ధి, ఉపాధ్యాయ సంక్షేమం,విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం మరింత కృషి చేయడానికి ఇది గొప్ప అవకాశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ప్రిన్సిపాల్, ఉపాధ్యా యులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఆవిష్కరణ

### చేసిన బికొండూరి రవీందర్రావు



**గంభీరావుపేట అక్టోబర్ 10( జనం సాక్షి):**రాజన్నసిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పాపగారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి 'కాంగ్రెస్ బాకీ కార్డు లను ఆవిష్కరణకు జాతీయ సహకార సంఘాల చైర్మన్ కొండూరు రవీందర్రావు టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య విచ్చేసి కాంగ్రెస్ బాకీ కార్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగాకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 23 నెలలు గడుస్తున్న ఇచ్చిన ఆరు గ్యారంటీలు 420 హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందనికాంగ్రెస్ అన్ని వర్గాలకు బాకీ పడిందని కొండూరి రవీందర్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్య పెట్టడానికి బిసి రిజర్వేషన్ 42 శాతం సాధ్యం కాకున్న ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్కదారి పట్టినందుకు ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. 'కాంగ్రెస్ బాకీ కార్డు'లను ఇంటింటికీ చేరవేయాలని మండలాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య. సెస్ డైరెక్టర్ నారాయణరావు . వెంకట స్వామి గౌడ్. కొమిరిశెట్టి లక్ష్మణ్. రాజు. వెంకట్ యాదవ్. మాజీ ప్రజా ప్రతినిధులు టిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ రోడ్డు ప్రమాదం ముస్తఫానగర్ వాసి మృతి



**గంభీరావుపేట అక్టోబర్ 10 (జనం సాక్షి):**ఉపాధి కోసం గల్ఫ్ బాట పట్టిన యువకుడు రోడ్డు చెందడంతో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండ లంలోని ముస్తఫానగర్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. కుటుంబస భ్యుల కథనం ప్రకరాం.. గ్రామానికి చెందిన దోమకొండ శ్రీకాంత్(26) గతంతో ఒకసారి దుబాయ్ వెళ్లి వచ్చారు. తిరిగి 10 నెలల క్రితం మళ్లీ దుబాయ్ వెళ్లారు. నాలుగు రోజుల క్రితం అక్కడ జరిగిన రోడ్డు ప్రమా దంలో తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స పొందుతూ ఈనెల 7తారీఖు మృతిచెం దాడు. గురువారం సాయంత్రం అక్క దున్న స్నేహితులు, బంధువుల ద్వారా ఈ విషయం తెలిసింది. దీంతో కుటుంబంలో రోదనలు మిన్నంటాయి. మృతదేహాన్ని వెంటనే స్వదేశానికి వచ్చేలా చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు,

## రామ లక్ష్మణ పల్లిలో ఉచిత వైద్య శిబిరం



**ముస్తాబాద్ అక్టోబర్ 10 (జనం సాక్షి):**కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో శుక్రవారం ముస్తాబాద్ మండలం రామ్ లక్ష్మణ్ పల్లి గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 150 మందికి ఆసుపత్రి ఫిజీషియన్ డాక్టర్ సురేష్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, ఈసీజీ, పరీక్షలు చేపట్టి రోగనిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ. రామ్ లక్ష్మణ పల్లి గ్రామ ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతోనే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెడికవర్ ఆసుపత్రిలో పండుగలు, సెలవులతో సంబంధం లేకుండా 24 గంటల పాటు అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. ఈ శిబిరంలో రామ్ లక్ష్మణ పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి గ్రామ ప్రజలు, మెడికవర్ మార్కెటింగ్ మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి సిజెఐ బిఆర్ గవాయి పై జరిగిన దాడికి నిరసన

**ముస్తాబాద్ అక్టోబర్ 10 (జనం సాక్షి):**మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కొమ్మేట రాజు నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ ని వెంటనే బార్ కౌన్సిల్ నుంచి అతని మెంబర్షిప్ ను రద్దు చేసి, వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి అతనిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి సుప్రీంకోర్టు సిజెఐ మీద దాడి ప్రజాస్వామ్యం పై మరియు భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద కేసు నమోదు చేసి బహిరంగంగా రాకేష్ కిషోర్ ను ఉరితీయాలని కేంద్ర ప్రభుత్వాన్ని మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సుంచు మల్లన్న , నల్ల బిక్షపతి, సుంచు సుదర్శన్, నల్ల రాజయ్య, సాకలి రాజు, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పుతో నిరాశ చెందాం

### బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ



**ఆర్మూర్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం దురదృష్ట కరమని,హైకోర్టు తీర్పుతో నిరాశ చెందామని బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు థోండి రమణ అన్నారు.బీసీ రిజర్వేషన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేసిందని తెలిపారు.సాంకేతికంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పద్ధతి ప్రకారం రిజర్వేషన్లు కల్పించామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం న్యాయపోరాటాన్ని కొనసాగిస్తుంద న్నారు.తప్పకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి పెడతామన్నారు. కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం సహకరించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు ఇప్పటికైనా బీసీల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు.బీసీలు ఎవరూ అధైర్యపడొద్దని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తప్పని సరిగా రిజర్వేషన్లు సాధించుకుంటామన్నారు.

## బీసీలకు అండగా కాంగ్రెస్ పార్టీ



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని బీసీ వర్గాల పక్షాన, సమాజిక న్యాయం కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంది. ఈ నేపథ్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9 పై హైకోర్టు తాత్కాలిక స్టే ఇవ్వడం బాధించిందని ఐఎన్టియుసి సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అనేది కేవలం రాజకీయ నిర్ణయం కాదు.. ఇది దశాబ్దాలుగా హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి గుర్తింపు. ఈ నిర్ణయాన్ని న్యాయస్థానం తాత్కాలికంగా నిలిపివేసిన తీర్పు కొంత నిరాశ కలిగించే విషయం అయినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర పరిశ్రమల, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో హైకోర్టు స్టే కు సంబంధించిన అంశాల్లో ప్రభుత్వం పూర్తి స్థాయిలో లీగల్ ప్రిపరేషన్ చేసి, అత్యవసరంగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసి బీసీలకు న్యాయం చేస్తారని నమ్మకం ఉందని, బీసీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వానికి పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఇది కేవలం బీసీ వర్గాల సమస్య కాదు, ఇది సమాజంలోని అన్ని సామాజికంగా వెనుకబడిన వర్గాల సమస్యను పరిష్కరించడంలో కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందని తెలిపారు.

### నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో చేసిన బిజెపి నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలాధ్యక్షుడు కొయ్యడ సతీష్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్ 42 శాతం ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి రాస్తారోకో, నిరసన తెలియజే శారు. అంతకన్నా ముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమా లవేసి తెలంగాణ లో బీసీలకు స్థానిక సంస్థల ఎలక్షన్ లో 42 శాతం రిజర్వేషన్ అని కోర్టులో నిలబడని జీవో జారీ చేసి బీసీ కులాలను మోసం చేయడమే కాకుండా బీసీలను కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం అవమాని ంచిందని ఆరోపించారు. నిరసనగా కమాన్ పూర్ అంబేద్కర్ చౌక్ వద్ద రాస్తారోకో నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, సీనియర్ నాయకులు దండే లక్ష్మీనారాయణ, మట్ట శంకర్, బొంపల్లి మొండయ్య, ఇరువురాల పోశం, జంగపల్లి అజయ్, మల్లారపు అరుణ్ కుమార్, బర్ల సది, పంతగాని విశ్వతేజ, పెద్దపెల్లి శ్యాంసుందర్, పిల్లి చంద్రయ్య గుర్రాల సతీష్, గట్టు శ్రీనివాస్, భీమయ్య పిడుగు రమేష్ పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లో గర్భిణీలకు సీమంతాలు

**గంభీరావుపేట అక్టోబర్ 10(జనం సాక్షి)** గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీబీజీ ఆవరణలో గల అంగన్వాడి అంగన్వాడి1,2 కేంద్రాలలో పోషకాహారములో భాగంగా శిశు వు, చిన్నపిల్లల ఆహారము అలవాట్లపైన, తల్లిపాలు ప్రాముఖ్యత గూర్చి, గర్భవతులు, బాలింతలకు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ప్రశాంతి, సౌజన్య, ఏఎన్ఎం. విజయ జ్యోతి,,, ఆశా వర్కర్లు తల్లులు పిల్లలుపాల్గొన్నారు



## పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తాం.. మీ ఊరికీ వస్తున్నారా జర జాగ్రత్త



**ముస్తాబాద్ అక్టోబర్ 10 (జనం సాక్షి):**పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామ్. అంటూ మీ ఊరి వీధుల్లోకి ఎవరైనా వస్తే తొందరపడి మీ ఇంట్లోని పాత మొబైల్ ఫోన్లను అమ్మేయకండి. ఇలా చేయడం వల్ల పీకల్లోతు చిక్కుల్లో పడతారని అధికారులు హెచ్చరిస్తున్నారు.సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్.సాధారణంగా ఇళ్లల్లో నిరుపయోగంగా పడిఉన్న ఫోన్లను ఇచ్చేసి డబ్బులుగానీ, ప్లాస్టిక్ సామాన్లుగానీ కొందరు తీసుకూంటూ ఉంటారు. ఈ జాబితాలో మీరూ ఉంటే వెంటనే అలర్ట్ అవ్వండి. ఎందుకంటే ఇలా తీసుకెళ్లిన పాత మొబైల్స్ నేరుగా సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోతాయ్.ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు.ఆ నేరగాళ్లు ఈ మొబైల్ ఫోన్ల ఐఈఎంఐ నంబర్లు, మదర్ బోర్డు, సాఫ్ట్‌వేర్ సేకరించి, మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత ఆ ఫోన్ల ద్వారా సైబర్ నేరాలకు పాల్పడుతారు. ఇలా వచ్చిన డబ్బులో నుంచి ఈ మొబైల్ ఫోన్లను సేకరించి తెచ్చిన వారికి కమీషన్ ఇచ్చి దందా సాగిస్తున్నారు.ఇలా దేశ వ్యాప్తంగా పలు చోట్ల ఈ దందా సాగుతుంది. తాజాగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పెద్దనల్లబెల్లి గ్రామ సెంటర్ వద్ద దుమ్ముగూడెం పోలీసులు అక్టోబర్ 8వ తేదీన సాయంత్రం వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు నాలుగు బైక్‌లపై వచ్చారు. పోలీసులను చూసీచూడగానే తత్తరపాటుతో వెంటనే వెనుదిరిగి వేగంగా పారిపోయేందుకు యత్నించారు. వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు.వారిని పోలీసులు వెంబడించగా బీహార్ రాష్ట్రానికి చెందిన అక్తర్ ఆలీఖాన్ అనే వ్యక్తి దొరికాడు.ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్ సామాన్లు ఇస్తామంటూ ఊరూరా తిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఇతడు పాత మొబైల్ ఫోన్లకు ప్లాస్టిక్‌సామాన్లుఇస్తామంటూఊరూరాతిరుగుతుంటాడని, పాతవి, పాడైన మొబైల్స్ తీసుకుని ప్లాస్టిక్ సామాన్లు ఇస్తుంటాడని తెలపాడు. ఈ మొబైల్స్‌ను బీహార్‌కు తీసుకెళ్లి.. అక్కడ తన్వీర్, హలీమ్ అనే ఇద్దరు సైబర్ నేరగాళ్లకు ఇస్తున్నట్లు తెలిపాడు. పట్టుబడిన ఆలీఖాన్ నుంచి 150 పాత మొబైల్ ఫోన్లు, ప్లాస్టిక్ సామాన్లు, ఒక బైక్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

## పంటలను పరిశీలించిన( ఏవో) వ్యవసాయ అధికారి



**సదాశివనగర్ అక్టోబర్ 10 (జనం సాక్షి)** మండలంలోని మార్కల్ గ్రామంలో శుక్రవారం పంటలను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు.మార్కల్ గ్రామంలోని వివిధ పంటలను పత్తి ,వరి పంటలను పరిశీలించారు .రైతులకు ఆయన సూచనలు చేశారు. పంటలకు వచ్చే చీడపీరుల గురించి పలు సూచనలు చేశారు.పత్తి :పంటకు పోషకాల లోపాలు పురుగు ఉధృతి ఎక్కువగా ఉండడం వలన పంటలోని ఆకులు జాజిరంగులో మారిపోతున్నాయని తెలిపారు. పూత ఖాతా తక్కువగా ఉంటుందని తెలిపారు. వీటి నివారణకు రైతులు మెగ్నీషియం సల్ఫేట్ పిచికారి చేయాలని తెలిపారు. ఎకరానికి వన్ కేజీ పిచికారి చేయాలని తెలిపారు. 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు మందులనుపిచికారి చేయాలని రైతులకు సూచించారు .అలాగే పి ప్రో నిల్ 200 ఎంఎల్ ఒక ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు. వరి పంటలలో :ఎక్కువగా కంకి నల్లి దోమపోటు చేగుళ్ల వలన గింజలు నల్లగా మారడం ఆకులపై మచ్చలు మొదల్లలో కుళ్ళిపోతున్నాయని తెలిపారు. తెగుళ్ల నివారణ కోసం టేబు కొనజల్ 50 /శాతం ఒక ఎకరానికి రిపబ్లిక్ ట్రిప్లో జీన్ 25% %ష.+% కంకి నల్లి నివారణకు స్ప్రై రో మెసెసిన్ 100 ఎంఎల్ ఎకరానికి ప్రీ చేయాలని చెప్పారు.దోమపోటు :నివారణకు దినో టిఫన్ 100 గ్రాములు ఎకరానికి పిచికారి చేయాలని సూచించారు .అన్ని గ్రామాల్లో ఏఈవోలు పంటలను పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో వరకాంతం రాజు, రిక్కల జైపాల్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు వయసుకు తగిన ఎత్తు,బరువు ఉండాలి



**కమ్మర్పల్లి10అక్టోబర్(జనంసాక్షి)**పిల్లలు వయసుకు తగినంత ఎత్తు బరువు తప్పనిసరిగా ఉండాలని సిడిపివో స్వర్ణలత పేర్కొన్నారు.శుక్రవారం రోజున మండలంలోని ఉప్లూర్ గ్రామములో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా భీంగల్ ప్రాజెక్ట్ సిడిపిఓ స్వర్ణలత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషకాహారమైన ఆకుకూరలు, తాజాపండ్లులు పోషకాహారాలు తీసుకొవడం ద్వారా మరియు చిన్నపాటి వ్యాయామం చేయడం ద్వారా సుఖప్రసవాలు అవకాశం ఎక్కువగా ఉంటుందని పుట్టబోయే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉంటారని ప్రసవించిన తర్వాత బిడ్డకు మురుగుపాలు పట్టించడం మురుగుపాల యొక్క విశిష్టతను వివరించారు. బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత బిడ్డ యొక్క సంరక్షణను ఏ విధంగా చూసుకోవాలో గర్భిణీలకు వివరించారు.మన దేశంలో ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలు తగినంత బరువు ఎత్తు ఉండాలనే లక్ష్యంతో అంగన్వాడి కేంద్రాల్లో పోషకాహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఈ సదుపాయాన్నీ ప్రజల వినియోగించుకోవాలని కోరారు.చాలామందిలో రక్తహీనతతో బాధపడుతూ వైద్యానికి లక్ష రూపాయలు ఖర్చు చేస్తున్నారని ఈ రక్తహీనతను నుంచి తప్పించుకోవాలంటే పోషకాహారమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు.కమ్మర్పల్లి మండల సూపర్వైజర్ గంగా హంస ఆధ్వర్యంలో వంటల పోటీలు,విద్యార్థులకు వ్యాసరచన పోటీలు అంగన్వాడి పిల్లలకు పరుగు పోటీలు నిర్వహించి గెలిచిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి,భీంగల్ ప్రాజెక్టులోని వివిధ మండలాల సూపర్వైజర్లు బ్లాక్ కోఆర్డినేటర్ ప్రశాంత్, వైద్యాధికారి అంగన్వాడీ టీచర్స్ మంజుల, సరిత,శోభ,పద్మ గర్భిణులు బాలింతలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి ఘన స్వాగతం:ద్వాదశ దినకర్మలో పాల్గొన్న సీ.ఎం



**నిజామాబాద్ జిల్లా అక్టోబర్ 10 (జనం సాక్షి) :**నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ శాసన సభ్యులు ఆర్.భూపతి రెడ్డి మాతృమూర్తి రేకులపల్లి లక్ష్మీనర్సమ్మ గత నెల 29న స్వర్గస్తులు అవగా, శుక్రవారం నిజామాబాద్ లో నిర్వహించిన ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. హెలికాప్టర్ ద్వారా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో నిజామాబాద్ చేరుకున్న సీ.ఎంను సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం హెలిప్యాడ్ వద్ద కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఇతర జిల్లా అధికారులు పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుండి పటిష్ట పోలీసు బందోబస్తు మధ్య కాన్వాయ్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బోర్గాం(పి) శివారులోని భూమారెడ్డి కన్వెన్షన్ హాల్ కు చేరుకుని ద్వాదశ దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డిని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించిన సీ.ఎం రేవంత్ రెడ్డి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీ.ఎం తో పాటు జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, షబ్బీర్ అలీ, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ, రాకేష్ రెడ్డి, అధికారులు, అనధికార ప్రముఖులు, ఆయా పార్టీల నాయకులు ద్వాదశ దినకర్మలో పాల్గొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి కాన్వాయ్ ద్వారా కలెక్టరేట్ కు చేరుకుని, హెలికాప్టర్ లో హైదరాబాద్ కు తిరుగు ప్రయాణం అయ్యారు. లాంటి లోటుపాట్లకు తావు లేకుండా జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కట్టుది ట్టమైన ఏర్పాట్లు చేయగా, విస్తృత స్థాయిలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# విద్యార్థులకు డిక్షనరీల పంపిణీ



**శంకరపట్నం అక్టోబర్ 10 (జనంసాక్షి)**విద్యార్థుల సోషల్ మీడియా పట్ల, ఇతర చెడు అలవాట్ల పట్ల వ్యసనాల పట్ల దూరంగా ఉండాలని విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుంది కేశవపట్నం సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్ పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు గంగిశెట్టి మధుర అమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు 6, విలువచేసే డిక్షనరీలను పంపిణీ చేశారు. పాఠశాలలో 8 9 10 వ తరగతి చదువుతున్న 36 మంది విద్యార్థులకు కేశవపట్నం సబ్ ఇన్స్పెక్టర్ శేఖర్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దేశ్ముఖ్ శ్రీనివాస్ ల చేతుల మీదుగా ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ డిక్షనరీల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ శేఖర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతము చెందుతాయని, తల్లి పేరున ఏర్పాటు చేసిన మధురమ్మమెమోరియల్ ట్రస్టు ద్వారా గంగిశెట్టి జగదీశ్వర్ ప్రభుత్వ పాఠశాలలో చదివె విద్యార్థుల కోసం చేస్తున్న సేవా అమూల్యమని తెలిపారు. విద్యార్థులు సోషల్ మీడియా పట్ల, ఇతర చెడు అలవాట్ల పట్ల వ్యసనాల పట్ల దూరంగా ఉండాలని పోలీసు వ్యవస్థ దాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ఉంటుందని విద్యార్థులు జాగ్రత్త ఉండాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివితే బంగారు భవిష్యత్తు ఉంటుందని, చదవడం ఒక హాబిట్గా అలవాటు చేసుకోవాలని తెలిపారు.అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దేశ్ముఖ శ్రీనివాస్ మాట్లాడుతూ మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ సెక్టార్లలో చదివే విద్యార్థులకు అనేక సేవా కార్యక్రమాలు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్ల పంపిణీ, సైన్సు, మ్యాథ్స్ టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం, పరీక్షల సమయంలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించడం, మెరిట్ సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఇవ్వడం, విద్యార్థులందరికీ చేతిరాతపై పరీక్షలు నిర్వహించి బహుమతులు అందించడం, మధ్యాహ్న భోజన కార్మికులకు చీరలను అందించడం ఇలాంటి అనేక కార్యక్రమాలను చేస్తూ హుజురాబాద్ డివిజన్ వ్యాప్తంగా మన్ననలు పొందుతున్నారని గుర్తు చేశారు. చదువులో ముందుండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు పై తరగతులు చదువుటకు తోచిన ఆర్థిక సహాయం చేయడం, ఇవే కాకుండా సమాజంలో పేదవారిని దృష్టిలో పెట్టుకొని వారి అవసరాల అనుగుణంగా అనేక సేవ కార్యక్రమాలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందము బాబు, శారద, సుమలత, ఉమారాణి, రిటైర్డ్ సోషల్ వెల్ఫేస్ ఆఫీసర్ సురేష్ బాబు పాల్గొన్నారు.

## దీపావళి టపాసులు యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**హుజురాబాద్, అక్టోబర్ 10 ( జనం సాక్షి )** :దీపావళి సంద ర్భంగా హుజురాబాద్ లోని దీపావళి టపాసుల యూనియన్ నూతన కార్యవర్గం శుక్రవారం స్థానిక హై స్కూల్ గ్రౌండ్ లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జమాల్ పూర్ అనిల్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడు గా ఐతే కిషోర్, ప్రధాన కార్యదర్శి గా బుర్ర కుమార్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు గా చొక్కారపు యాదగిరి లతో పాటు కోశాధికారిగా మాడిశెట్టి బాలకృష్ణన్లు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ సభ్యులుగా భూపతి లచ్చన్న, కొమురవేల్లి కిరణ్, గౌతమ్, ముఖ్య సలహాదారు లుగా మొలుగు భానుచందర్, గోస్కుల రాజ్ కుమార్ లు ఎన్నిక య్యారు. నూతన కార్యవర్గం ఎన్నిక పట్ల సభ్యులందరూ అభినందనలు తెలిపా రు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి అధ్యక్షుడు‍ంగా ఎన్నుకున్న సభ్యులందరికీ తన సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి వేణు, బన్నీ మైస, జల్సా, భరత్, బండి సాయి కృష్ణ, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీలో

### అందుబాటులోకి ప్యాడి డ్రయ్యర్

**బోధన్, అక్టోబర్ 10 ( జనంసాక్షి )** : బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం బోధన్ మార్కెట్ కమిటి ఆధ్వర్యంలో రూ. 13.10 లక్షల వ్యయంతో ప్యాడి డ్రైయ్యర్ ను కొనుగోలు చేసి రైతుల కోసం అందుబాటులో ఉంచారు. ప్రత్యేకంగా మార్కెట్ కమిటి తరఫున రైతుల తరఫున ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మిషన్ గంటకు 30 క్వింటాళ్ళ వరకు డ్రై చేస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ చీల శంకర్ కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ చీల శంకర్, వైస్ చైర్మన్ వసంత్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ శరత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, క్రిష్ణ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యధర్శి జి. భారతి, భూమయ్య, గంగారెడ్డి, సహకార సంఘం కార్యధర్శి ఉమాకాంత్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి పై దాడి చేసినవారిని శిక్షించాలి మాలల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం



**గంభీరావుపేట అక్టోబర్ 10 (జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లాగంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడి ని ఖండిస్తూ గంభీరావుపేట పట్టణం ను బందు పిలుపునిచ్చారు. సందర్భంగా దోసల చంద్రం మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై దాడికి ప్రయత్నించిన లాయర్ ను వెంటనే బార్ కౌన్సిల్ నుంచి అతని మెంబర్షిప్ ను రద్దు చేసి, వెంటనే అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి. అతనిపై చట్టపరమైన కఠినమైన చర్యలు తీసుకోవాలి. సుప్రీంకోర్టు సిజెఐ మీద దాడి ప్రజాస్వామ్యం పై భారత రాజ్యాంగం పై దాడిగా భావించాలి. ఇలాంటి మతోన్మాదులపై దేశద్రోహం చట్టం కింద నమోదు చేయాలని దోసల చంద్రం డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్కం బాబు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు టేకుమల్ల బాలయ్య తోడేటి సుదర్శన్ టేకుమల్ల రాజు దోసల శంకర్ జీడి వెంకటేష్ ఏడ బోయిన శ్యాంసుందర్ టేకుమల్ల చక్రధర్ గాదం సంకీర్తన్ దుబాసి సతీష్ టేకుమల్ల చరణ్ బండ భాను బండ నిహాల్ గాదం హర్షవర్ధన్ దోసల ఉదయ్ బరిగేల సాత్విక్ దార బాల్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బీసీల పట్ల ప్రేమలేని బిజెపి కేంద్ర ప్రభుత్వం

### సిపిఎం జిల్లా కార్యదర్శి కందుకూరి చంద్రశేఖర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)**రాష్ట్ర అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిన ఆమోదించని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్ చేత కూడా ఆమోదం పొందకుండా అడ్డుకున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న బిజెపి కేంద్ర మంత్రులు ఎంపీలు వెంటనే రాజీనామా చేయాలి లేదా కేంద్ర ప్రభుత్వంతో ఒప్పించి 42% రిజర్వేషన్లు ప్రకటించ చేయాలి.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 10 శాతం ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం ఇవ్వడానికి సిద్ధంగా కాకపోవడం సిగ్గుచేటన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర బిజెపి నాయకత్వం రాష్ట్రం నుండి ఉన్న కేంద్ర బిజెపి మంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు కేంద్ర బిజెపి ప్రభుత్వాన్ని ఒప్పించాలని లేకపోతే ఈ రాష్ట్ర బీసీల అందరికీ బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ని లేకుండా చేస్తే తప్ప 42 శాతం రిజర్వేషన్లు బీసీలు సాధించుకునే పరిస్థితి లేదనేది అర్థమైందన్నారు.కచ్చితంగా 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునే దిశగా బీసీలు రోడ్ల మీదకు వచ్చి పోరాటం చేయాల్సిన పరిస్థితిని కేంద్ర బిజెపి ప్రభుత్వం కల్పించింది కాబట్టి పోరాటం ద్వారా బీసీ రిజర్వేషన్లు సాధించుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం కోర్టు ద్వారా న్యాయపరమైన పద్ధతిలో కూడా బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు చూడాలని, అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరాం నాయక్, కొత్త నరసింహులు, తదితరులు పాల్గొన్నారు,

## మండలంలో పలు గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ముస్తాబాద్ అక్టోబర్ 10( జనం సాక్షి):**ముస్తాబాద్ మండలంలోని పోతుగల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి రాణి నర్సింలు కొండాపూర్ గ్రామంలో వడ్ల కోనుగోలు కేంద్రాలు ప్రారంభించారు ఈ సందర్భంగా చైర్మన్ తల రాణి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలుచేస్తుంది అన్నారు.వరికోతలు.పూర్తిస్థాయిలోమొదలు అమలు సంఘంకాకముందే ఏర్పాటు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. రైతులారా దళారుల , ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి వట్లను మిల్లర్లకు గాని ఇతర దళారులకు అమ్ముకోవద్దు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుంది మద్దతు ధర చెల్లిస్తుంది ఎవరు అధైర్య పడవద్దు అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఏపీఎం కళ్యాణి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బి దేవి రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ కార్యం రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గతం రాజు, మోహన్ రెడ్డి, మంద బాల్రెడ్డి, సిఆర్పి అనిత, సిసి శ్రీనివాస్, వివో ఏ మహేందర్ ,భవిత్, మండల నాయకులు రైతులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి గ్రామస్తులు ఆరోపణ



ముస్తాబాద్ అక్టోబర్ 10 (జనం సాక్షి): ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని సమాచారంతో బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి సమాచారాన్ని సేకరించి కూరలు నీళ్ల చారుతో చేస్తున్నారని మేము తినలేక ఇంటి వద్ద నుండి సుమారు వందమంది విద్యార్థులు లంచ్ బాక్సులు తెచ్చుకుంటున్నామని చెప్పడం జరిగింది ఈ సమాచారాన్ని పాఠశాల యజమాన్యంతో చర్చించి కూర లోపాన్ని పునరావృతం కాకుండా చూసుకోవాలని పాఠశాల యాజమాన్యాన్ని వంట సిబ్బందిని ప్రశ్నించడం జరిగింది.

# వావిలాల అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం..



**జమ్మికుంట, అక్టోబర్ 10 (జనంసాక్షి):** జమ్మికుంట మండలంలోని వావిలాల అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా శుక్రవారం హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి ల ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు చక్కెర, నూనె, ఉప్పు వాడకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లులకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. పురుషులకు వంటల పోటీ నిర్వహించి అరోగ్య మహిళ కార్యక్రమంపై అవగాహణ కల్పించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబానికి రక్ష అని కుటుంబంలో మహిళల పాత్ర ముఖ్యమని వారు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులూ ఉండవని అన్నారు. అరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మహిళా వినియోగించుకొని అరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా లబ్ధి పొందాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం మహిళలకు అరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అరోగ్య పరిరక్షణ పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. పోషకాహారం గురించి ,వ్యక్తిగత పరిశుభ్రత గురించి,,చేతుల పరిశుభ్రత గురించి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి,ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి,హెల్త్ సూపర్వైజర్ కుసుమ కుమారి,కార్యదర్శి రాము, అంగన్వాడి టీచర్లు రేష్మ,గౌతమి,జ్యోతి, స్వర్ణలత, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలి

## యువజన మండల అధ్యక్షుడు శేఖర్

**గంభీరావుపేట అక్టోబర్ 10 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని శుక్రవారం రోజు పాత్రికేయ సమావేశంలో మండల యువజన యువ నాయకులు మాట్లాడుతూ, బీసీలకు అన్యాయం జరుగుతుందని, బీసీ రిజర్వేషన్ వెంటనే అమలు చేయాలని, అగ్ర కులాలు అంటుకుంటున్నాయని, దీన్ని సహించ పోమని, ఎవరు అడ్డుపడిన బిసిరిజర్వేషన్ ఆగదని, తెలంగాణ వచ్చినప్పటినుండి బీసీలకు అన్యాయం జరుగుతూనే ఉందని, ఇప్పుడైనా బీసీలందరూ మేలుకోవాలని యువ నాయకులు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల యువజన బీసీ సంఘం అధ్యక్షుడు దేశెట్టిరాజా శేఖర్, బీసీ సెల్ అధ్యక్షుడు గుర్రం రాజు, మెల్లశ్రావణ్ శ్రావణ్, నవీన్ కొత్తపల్లి భాస్కర్,ప్రధాన కార్యదర్శి, ఎక్కాల దేవి చంద్రం, కోశాధికారి, సంతోష్, సంయుక్త కార్యదర్శి బాబు, సలహాదారులు, చంద్ర గౌడ్ వెంకట, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం తల్లి ఫిర్యాదుతో మిస్సింగ్ కేసు నమోదు



**పిట్లం అక్టోబర్ 10 (జనంసాక్షి)** పిట్లం మండల కేంద్రంలోని పిట్లం గ్రామానికి చెందిన బైరోల్ల నిఖిల్ తండ్రి వివేక్ కుమార్ 25 సంవత్సరాలు బుధవారం రోజున ఉదయం 11:30 నిమిషాలకు జొన్నలు తీసుకురావడానికి బయటకు వెళ్ళాడు మళ్లీ తిరిగి ఇంటికి రాలేదు అతని గురించి చుట్టుపక్కల వెతికిన ఎలాంటి ఆచూకీ దొరకలేదు అతని తల్లి అయినా అనసూయ ఫిర్యాదు ఇవ్వగా ఎస్ఐ వెంకట్ రావు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఒకే రోజులో 42 మందికి కోర్టు శిక్షలు

కామారెడ్డి13 మందికి, దేవునిపల్లి 15 మంది, బీబీపేట్, భిక్నూర్ దోమకొండ పోలీస్ స్టేషన్ లో ఇద్దరికి మొత్తం: 34 మందికి 34,000 జరిమానా విధించడం జరిగింది. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపకూడదని పిలుపునిచ్చారు. మీ కుటుంబ సభ్యుల భద్రతను, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని ఎవరూ మద్యం సేవించి వాహనం నడపరాదు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా ప్రతి వాహనదారుడు బాధ్యతగా వ్యవహరించి మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు. మీరు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అని ఎస్పీ గారు పేర్కొన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా కామారెడ్డి పోలీసులు నిరంతరం చర్యలు చేపడుతున్నారని, మద్యం సేవించి వాహనం నడిపే వ్యక్తులపై డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడడమే పోలీసులు చేపడుతున్న ప్రతి చర్య వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశమని ఎస్పీ వివరించారు.

# శ్రీరామ టాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**గంభీరావుపేట అక్టోబర్ 10 (జనంసాక్షి):** గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ రామ టాక్టర్ అసోసియేషన్ శుక్రవారం రోజు నూతన కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా గంట శ్రీనివాస్ ఉపాధ్యక్షులుగా గొల్లపల్లి తిరుపతి ప్రధాన కార్యదర్శిగా మారవిని మహేష్ కోశాధికారిగా చల్ల పురం గణేష్ సలహాదారులుగా గాంధ్యడా పు లింగం, పెద్దవిని రాజ మల్లయ్య, చిలుక స్వామి గంట రమేష్, కోటయ్య గారి సంతోష్ రెడ్డి యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి లేని పాలక పార్టీలు - జబ్బర్ నాయక్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనంసాక్షి):ం** రాజ్యాంగం లోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను తక్షణమే చేర్చాలి బీసీ రిజర్వేషన్ల చట్టబద్ధతకై ఉద్యమాలే శరణ్యం ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్లు కల్పించడంలో పాలక పార్టీలకు చిత్తశుద్ధి లేదని అందుకు ప్రత్యక్ష నిదర్శనమే బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం అని ఎంసిపిఐ యు జిల్లా కార్యదర్శి జబ్బర్ నాయక్ ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈరోజు ఎంసిపిఐ యు ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడంపై స్థానిక కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జబ్బర్ మాట్లాడుతూ రాష్ట్రంలో 56% బీసీలు ఉంటే 42% రిజర్వేషన్లు చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడిగా జీవో 9 తీసుకువచ్చి పూర్తి చట్టబద్ధ లేకుండా స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి న్యాయస్థానంలో నిలబడకుండా చేసిందని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అగ్రవర్ణాలకు ఇచ్చిన ప్రాధాన్యత ఉత్పత్తిలో కీలక భూమిక పోషించే బీసీలకు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. బీసీ రిజర్వేషన్లను రాజకీయ లబ్ధి కోసమే ఉపయోగించు కుంటున్నారు తప్ప చిత్తశుద్ధితో పనిచేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రవర్ణాలు అగ్రకులాలు చట్టసభలను శాసిస్తూ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సామాజిక తరగతులను అణిచివేస్తున్నారని,వారికి అండగా పాలక పార్టీలు పనిచేస్తున్నాయని ఈ క్రమంలో బీసీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని ఆ కుట్రలో భాగంగానే స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లు అంటూ కపట ప్రేమ ప్రదర్శిస్తున్నారని ఇలాంటి బీసీల జనాభా కనుగుణంగా రిజర్వేషన్ల సాధనకై రాజకీయాల కతీతంగా ఉద్యమించడమే ఏకైక శరణ్యమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజ్యాంగంలోని షెడ్యూల్ తొమ్మిదిలో బీసీ రిజర్వేషన్లను చేర్చి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎన్నికలను సంవత్సరాల తరబడి వాయిదా వేసి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తూ స్థానికంగా ప్రజలు అనేక సమస్యలతో సతమతమయ్యే విధంగా చేస్తున్నారని అందుకని తక్షణమే బిసి రిజర్వేషన్ల పై విధించిన హైకోర్టు స్టేను ఎత్తివేయించి స్థానిక ఎన్నికలను నిర్వహించే విధంగా తగిన చర్యలను చేపట్టాలని లేకపోతే ప్రజా ఆగ్రహానికి తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశం లో నరసింహులు సదానందం బాల్ సింగ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొల్లారం ఉన్నత పాఠశాలలో కబడ్డీ పోటీలు

**నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 10 జనం సాక్షి.** మండలంలోని బొల్లారం ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి విభాగం 17 మరియు విభాగం 14 బాల బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించడం జరిగిందని పాఠశాల వ్యాయామ సుకుమార్ గౌడ్ తెలిపారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 13,16 తేదీల్లో జరిగే కామారెడ్డి జిల్లా స్థాయి పోటీలో పాల్గొనడం జరుగుతుందని వ్యాయామ ఉపాధ్యాయులు సుకుమార్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ ఎల్లారెడ్డి గాంధారి మండలాల క్రీడాకారుల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగిందన్నారు.





## రూ.15 కోట్లతో ఎన్‌టీపీసీ రోడ్లు..డ్రైనేజ్ పనులు..

**- అభివృద్ధికి ప్రజలు సహకరించాలి.. - రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాగూర్..**

**గోదావరిఖని, జనంసాక్షి :**



రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఎన్టీపీసీ మిలీనియంహాల్‌లో నిర్వహించిన వ్యాపారస్తుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుమారు రూ.15 కోట్లతో ఎన్టీపీసీ రోడ్లు..డ్రైన్ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. రామగుండం ప్రాంత అభివృద్ధి దిశగా మీరు అందిస్తున్న సహకారం నాకు ఎంతో ప్రేరణ కలిగిస్తోందన్నారు. ఎన్టీపీసీ రోడ్ల వెడల్పు పనుల విషయంలో అందరూ చూపుతున్న మద్దతుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. అలాగే ఎన్టీపీసీ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సర్వీస్ రోడ్లు.. ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయడం ద్వారా సౌకర్యాలను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, వ్యాపారవేత్తలు, కార్మికులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## క్రిష్ణవేణి హైస్కూల్‌లో నిర్వహించిన స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్..

**గోదావరిఖని, జనంసాక్షి :**




స్థానిక మార్కండేయకాలనీలో ఉన్న క్రిష్ణవేణి హైస్కూల్‌లో ఎస్ఎల్‌సీ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నేర్చుకున్న అంశాలను ప్రదర్శిస్తూ ప్రాజెక్టులు ప్రదర్శించి ప్రతిభను వినూత్నంగా చూపించారు. ఈ వేడుకకు ప్రధాన అతిథిగా చైర్‌పర్సన్, కరస్పాండెంట్ మంజుల-శ్రీనివాస్‌రెడ్డి హాజరై విద్యార్థులను ఆశీర్వదించారు. ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం ఎంతో గొప్ప అవకాశం. ఇది పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. ప్రిన్సిపాల్లు, పాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి సృజనాత్మకతను ప్రశంసించారు. విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, భాషా ప్రాజెక్టులను ప్రదర్శించారు. తల్లిదండ్రులు పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల సహకారంతో ఎల్ఎల్‌సీ వేడుక విజయవంతంగా ముగిసింది.

## సమాచార హక్కు చట్టంపై అవగాహన..

**గోదావరిఖని, జనంసాక్షి :**



స్నేహ పూర్వకంగా వ్యవహరిస్తూ సమాచార హక్కు చట్టం ప్రకారం పౌరులు కోరిన సమాచారాన్ని నిర్ణీత గడువులోగా అందించాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) జె.అరుణశ్రీ అన్నారు. ఈనెల 5 నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న సమాచార హక్కు వారోత్సవాలు పురస్కరించు కొని సమాచార హక్కు చట్టం-2005పై రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ సిబ్బంది జవాబుదారీ తనంతో భాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ ఆర్ టి ఐ ప్రకారం కోరిన సమాచారాన్ని పారదర్శకంగా ఇవ్వాలని అన్నారు. సమాచార హక్కు చట్టాన్ని గౌరవిస్తూ, సమాచారాన్ని సకాలంలో అందిస్తామని, స్వచ్ఛందంగా సమాచారాన్ని పౌరులకు అందుబాటులో ఉండేలా వ్యవహరిస్తామని, పనితీరులో పారదర్శకతను, జవాబుదారీ తనాన్ని పాటిస్తామని సిబ్బంది చే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సంధర్భంగా రోడ్లు భవనాల శాఖ జగిత్యాల డివిజన్ సూపరిండెంట్, ఆర్‌టిఐ రీసోర్స్ పర్సన్ కిషన్ సమాచార హక్కు చట్టం-2005లో పేర్కొన్న వివిధ అంశాలపై మున్సిపల్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సెక్రెటరీ ఉమామహేశ్వరరావు, ఎసిపి శ్రీహరి, ఆర్ఓ ఆంజనేయులు, అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు, సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్, మెప్మా టిఎంసి మౌనిక, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆలయ ప్రతిష్టతను దెబ్బ తీయొద్దు - ఈవో రమాదేవి

**వేములవాడ (జనంసాక్షి):**

దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి లడ్డూలు దుర్వాసన వస్తున్నాయని ఆయా మాధ్యమాల్లో వైరల్ గా మారిన వార్తలను భక్తులెవరు విశ్వసించవద్దని ఆలయ ఈవో రమాదేవి స్పష్టం చేశారు. లడ్డు వివాదంపై ఆలయ ఇవో క్లారిటీ ఇచ్చారు. భక్తులు కొనుగోలు చేసిన లడ్డూల నుంచి ఎలాంటి దుర్వాసన వెదజల్లడం లేదని, క్వాంటిటీ, క్వాలిటీ తగ్గలేదని కేవలం విక్రయ కేంద్రం బయట ఉన్న పాత లడ్డు డబ్బాల నుండి వస్తున్న వాసనను భక్తులు లడ్డూల నుండి వస్తున్నట్లు పొరపాటు పడినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు తెలిపారు. ఈ విషయంపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తామని అన్నారు. కొంతమంది ఉద్దేశ పూర్వకంగానే ఆలయ ప్రతిష్ఠ దెబ్బతీయాలనే కోణంలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి చర్యల వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని ఆవేదన వ్యక్తం చేశారు. లడ్డూల అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం తో పాటుగా లడ్డూల నాణ్యత ప్రమాణాల కొలమానం కొరకు ఫుడ్ సేఫ్టీ అధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులు జోరందుకున్న నేపథ్యంలో ఆలయ ప్రతిష్ఠను, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించవద్దని ఈవో విజ్ఞప్తి చేశారు.

## నాణ్యత కోల్పోయిన రాజన్న లడ్డూ

**❑ దీట్టంపై పట్టింపు లేదు ❑ విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం**

**వేములవాడ, అక్టోబర్ 10 (జనంసాక్షి):**



వేములవాడరాజన్న ఆలయ లడ్డూను భక్తులు మహాప్రసాదంగా భావిస్తారు. ఒకప్పుడు రంగు, రుచి, వాసనలతో శుచి శుభ్రతలతో లడ్డూలు తయారయ్యేవి. రాజన్న లడ్డు పేరు వింటేనే జిహ్వ చాపల్యం కలిగేది. ప్రసాదంగా ఓ చిన్న లడ్డు ముక్కను నోట్లో వేసుకోగానే మహదానందం కలిగేది. కానీ,నేడు లడ్డు తయారీ పూర్తిగా మొక్కుబడి తంతుగా మారింది అన్నారు. బరువు తప్ప నాణ్యత కోల్పోయింది. లడ్డూ తయారీకి వాడాల్సిన దిట్టం కాగితాలకే పరిమితమైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తయారీలో శుచి శుభ్రత పాటించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మొత్తం మీద లడ్డు తయారీ ఓ మొక్కుబడి తంతుగా భావిస్తుండడం వల్ల రుచిలో రారాజుల ఓ వెలుగు వెలిగిన రాజన్న గుడి లడ్డూ ఒక్క బరువు తప్ప అన్నీ కోల్పోయి వెలవెలబోతోంది. ఇప్పుడు స్వీట్ లడ్డుకూ ,రాజన్న గుడి లడ్డుకూ పెద్దగా తేడా లేకుండా పోయింది అన్నారు.

**పవిత్రత, నాణ్యత కాపాడాలి**

**వి హెచ్ పి జిల్లా సహాయ కార్యదర్శి గడప కిషోర్ రావు**

లడ్డు తయారీ పూర్తిగా వ్యాపారం గా మార్చేశారు. తయారీలో శుచి, శుభ్రత పాటించడం లేదు. భక్తుల మనోభావాలు పట్టించుకోకుండా ఆలయ అధికారులు ప్రసాదాల తయారీ లు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. ప్రసాదాల నాణ్యతపై భక్తులతో కలిసి ఉద్యమిస్తాం.

### పోస్టల్ ఉద్యోగులను సన్మానించిన సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్..

**గోదావరిఖని, జనంసాక్షి :**



జాతీయ తపాలా దినోత్సవం పురస్కరించుకొని పోచారం మున్సిపాలిటీ పరిధిలో వెంకటాద్రి టౌన్ షిప్ పోస్ట్ ఆఫీస్ లో పని చేస్తున్న బిపిఎం నందకిషోర్, పోస్ట్‌మెన్‌లు జితేందర్,సౌజన్య లకు ఎండనక, వాననక ప్రతి క్షణం ప్రజలకు సమాచారం అందిస్తున్న వీరిని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరఫున శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణుమాధవ్ మాట్లాడుతూ దాదాపు 150 సంవత్సరాల నుంచి ఇండియా పోస్టల్ శాఖ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని ముందుకు కొనసాగుతుంది. ఈ సన్మాన కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్, ఉపాధ్యక్షులు బంగారి రాజయ్య,ఎం. రాజనర్సు, సర్జిత్‌సింగ్, బంగారి మల్లయ్య, సత్యనారాయణ, ప్రతాప్‌సింగ్, రామిరెడ్డిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ అన్నదాన ట్రస్టుకు రూ.1,11,111 విరాళం..

**వేములవాడ,అక్టోబర్ 10 (జనంసాక్షి):**

వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలోని అన్నదాన ట్రస్టుకు హైదరాబాద్ సోమాజిగూడకు చెందిన నీలగిరి శంకరరావు కుటుంబ సభ్యులు రూ.1,11,111 విరాళాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ డీ.ఈ. రఘు నందన్, ఏ.ఈ.ఓ. శ్రావణ్ కుమార్, ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం భక్తులు స్వామివారినీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడే మొక్కు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు.

### మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగులుగా ఇవ్వాలి

**- ఏఐటీయూసీ డిమాండ్**



**వేములవాడ,అక్టోబర్ 10 (జనంసాక్షి):**

మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా హోదా ఇవ్వాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ కు శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆధ్వర్యంలో కార్మిక సమస్యలపై లేఖ సమర్పించారు. ఈ సందర్భంగా కడారి రాములు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మికులకు ఈ ఎస్ ఐ,పి ఎఫ్,సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే, ప్రభుత్వ ఐడి కార్డులు అందజేయాలని, వారంలో ఒక రోజు పూర్తి సెలవు దినం కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, ప్రతి కార్మికుడికి రూ.25 లక్షల ప్రమాద భీమా ఇవ్వాలని, మున్సిపల్ వాహనాలన్నింటికీ ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు. ఈ నెల 17వ తేదీన నిర్వహించబోయే మున్సిపల్ కార్మికుల జిల్లా మహాసభ విజయవంతం కావడానికి కార్మికులకు అనుమతి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం పట్టణ కార్యదర్శి పందుల మల్లేశం, కిషన్, చంద్రయ్య, అంజయ్య, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరికలు..

**గోదావరిఖని, జనంసాక్షి :**

రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజ్‌ఠాకూర్ చేపట్టిన కార్యక్రమాలపై ఆకర్షితులై పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పాలకుర్తి మండలం ఈసాల తక్కలపల్లి గ్రామంలో నిర్వహించిన విస్తృతమైన చేరికల కార్యక్రమంలో సుమారు 100 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కెర శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఎర్రం స్వామి, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ, ఎర్రం స్వామి సతీమణి,కాదారి చంద్రయ్య, కాపు సంఘం అధ్యక్షుడు అమరగోని లింగయ్య, యాదవ్ సంఘం అధ్యక్షుడు అంజయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిఖార్సైన మార్గదర్శిగా నిలుస్తోంది. ప్రజలు అభివృద్ధిని చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి వచ్చేస్తున్నారు. ఇది నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది అని తెలిపారు. మనాలి ఠాకూర్,మక్కన్‌సింగ్ సేవా సమితి అధ్యక్షులు,గడ్డం తిరుపతి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



## కేటీఆర్, హరీష్ రావులను కలసిన మాజీ ఎమ్మెల్యే షకీల్ దంపతులు

**బోధన్, అక్టోబర్ 10 ( జనంసాక్షి ) :** బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ షకీల్ అమెర్ దంపతులు హైదరాబాద్ లోని కేటీఆర్ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు మాజీ మంత్రి హరీష్ రావులను శుక్రవారం కలిశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బోధన్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి అయేషా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తుపదార్థాల జోలికి వెళ్లొద్దు



**రామడుగు(జనంసాక్షి):** రామడుగు ఎస్సై రాజు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ ఇంచార్జి ఎస్సై సురేందర్ షి టీం నుంచి స్వప్న మేడమ్ ఆధ్వర్యంలో శుక్రవారం వెదిర ఆల్ఫోర్స్ బాయ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో మత్తు పదార్థాల వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, మాదకద్రవ్యాల వినియోగం వలన ముఖ్యంగా యువతపై కలిగే శారీరక, మానసిక సామాజిక ప్రభావాలను వివరించారు. అలాగే, మత్తు పదార్థాలపై నియంత్రణ అవసరాన్ని వివరించారు. తదుపరి నివారణ చర్యలలో భాగంగా, ఆ ప్రాంతంలో డాగ్ స్క్వాడ్ తనిఖీ చర్యలు కూడా చేపట్టారు. మత్తు పదార్థాల గురించి సమాచారం అందినచో 8712670767 నంబరులో సమాచారం తెలపాలని తెలపాలని అన్నారు.

## సిఐటియు జిల్లా 4వ మహాసభలను జయప్రదం చేయండి

### సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు



**సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) :** రైస్ మిల్ ఆపరేటర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఈరోజు భూసాల పెద్దమ్మ గుడి వద్ద జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ నవంబర్ 15,16 తేదీల్లో చారిత్రాత్మకమైన పట్టణం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పెద్దపల్లి జిల్లా సిఐటియు 4వ మహాసభలు నిర్వహిస్తున్నామని,ఈ మహాసభల్లో కార్మికులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని, పారిశ్రామిక జిల్లా అయిన పెద్దపల్లి లో అనేక రంగాల ఉద్యోగుల, కార్మికుల సమస్యల పరిష్కారానికి రాజి లేని పోరాటాలు నిర్వహిస్తున్న సంస్థ సిఐటియు అని ఇలాంటి కార్మిక వర్గ సంస్థ అయిన సిఐటియు మహాసభల జయప్రదానికి అన్ని రంగాల కార్మి కులు, ఉద్యోగులు, ప్రజలు సహాయ సహకారాల అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ రెండు రోజుల మహాసభలకు జిల్లాలోని 32 రంఘాలు,15 మండలాల నుండి అనేక పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు, ప్రతినిధులు వెయ్యి మంది హాజరవుతారని మొదటి రోజు వేలాది మందితో భారీ కార్మిక ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని, ఇందులో సిఐటియు అఖిలభారత మరియు రాష్ట్ర నాయకులు పాల్గొంటారని, సిఐటియు స్వతంత్ర కార్యాచరణతో పాటు ఐక్య పోరాటాల వారిదిగా నిలుస్తూ అనేక ఉద్యమాలకు పోరాటాలకు సమ్మెలకు జిల్లాలో నాయకత్వం వహిస్తుందని, రాబోయే రోజుల్లో కార్మిక వర్గ శ్రేయస్సు కోసం మరింత పట్టుదలతో కృషి చేయడానికి ఈ మహాసభలు నిర్వహిస్తున్నామని అన్నారు.ఈ మహాసభల నిర్వహణ కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఇందులో అనేక రంగాల ఉద్యోగ, కార్మిక సంఘాల నాయకులు పట్టణ ప్రముఖులు వ్యాపార, వాణిజ్య వర్గాల అసోసియేషన్ల నాయకులతో ఈ ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో జరగబోయే మహాసభల జయప్రదానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మాచారి, బండారి స్వామి, భూసారపు ఓదెలు, కొల్లూరి రవి, రవీందర్, కళ్లేపల్లి ప్రసాద్, రాజు, వలస రాజమౌళి, రాములు, అజీజ్, శంకరయ్య, సంతోష్, భరత్, లింగమూర్తి, నయీమ్, సుధాకర్ రావు, లింగన్న, సంజీవ్, శీను, ఓదెలు రాజు, రమేష్, బాలు, కనకయ్య, శ్రీధర్, సదానందం,తదితరులు పాల్గొన్నారు.



## ఉదారతను చాటుకున్న మాజీ వైస్ ఎంపీపీ

## పేదింటి ఆడబిడ్డకు ఆర్థిక సహాయం అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం ఫరీద్ పేట్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన ఆడ బిడ్డ వివాహానికి మాజీ వైస్ ఎంపీపీ జీడిపల్లి నరసింహారెడ్డి శుక్రవారం ఆర్థిక సహాయం అందించి తన ఉదారత' ను చాటుకున్నారు. గ్రామానికి చెందిన నరసయ్య చిన్నిరాయని శంకరవ్వ కుమార్తె మహేశ్వరి వివాహానికి 5వేల నగదు అందించారు. తండ్రి లేని అమ్మాయి పెళ్ళి కి ఆర్థిక సహాయం అందించినందుకు జీడిపల్లి నరసింహారెడ్డి కు అమ్మాయి తల్లితో పాటు బంధువులు కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బట్ట నరసవ్వ ఇటీవల జారు పడడం చేత తలకు తీవ్రమైన దెబ్బ తాకడం చేత ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన తర్వాత ఆర్థికమైన ఇబ్బందులతో బాధపడుతున్నప్పుడు తన వంతుగా 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మనము సంపాదించిన దాంట్లో కొంతైనా దానం చేసినప్పుడే జన్మ స్వార్థకం అవుతుందని మనస్ఫూర్తిగా నమ్మి సేవలను ఆచరిస్తున్నానని ఈ సందర్భంగా జీడిపల్లి నరసింహారెడ్డి తెలిపారు..ఈ కార్యక్రమంలో వై గంగారెడ్డి, బట్టింకి బాలరాజ్, బట్ట బాల్నర్స్, బట్ట శంకరయ్య, లింగం, కొనల్ల గోపాల్, కొమ్ము రాజు బంధుమిత్రులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్ట్ న్యాయమూర్తి పై జరిగిన దాడి ప్రజాస్వామ్యానికే గొడలి పెట్టు

### - ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలి - ఏఐటీయూసీ. డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ - కడారి సునీల్ డిమాండ్



**సుల్తానాబాద్,అక్టోబర్ 10 (జనంసాక్షి) :** సుప్రీంకోర్టులో కేసు విచారణ సమయంలో అత్యంత దారుణంగా కిరాతకంగా న్యాయమూర్తి పై జరిపిన దాడి రాజ్యాంగాన్ని అవమానపరిచినట్టే నని, ఏఐటీయూసీ డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రెటరీ కడారి సునీల్ తీవ్రంగా ఖండించారు. న్యాయమూర్తులపై రోజురోజుకు రక్షణ లేకుండా పోతుందని భారత రాజ్యాంగాన్నికీ న్యాయ వ్యవస్థకు భంగం కలిగించే ఇటువంటి దుశ్చర్య లను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించాలని ఎంతటి వారైనా ఉపేక్షించకుండా తీవ్రంగా కఠిన చర్యలు తీసుకోవాలని కడారి సునీల్ కేంద్ర ప్రభుత్వాన్ని,డిమాండ్ చేశారు. న్యాయమూర్తులకు రక్షణ కల్పించాలని కడారి సునీల్ కోరారు.

## ఖేలో ఇండియా కోకో సెంటర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు

సుల్తానాబాద్,అక్టోబర్ 10(జనంసాక్షి) :

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ లో నీ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నడుస్తున్న ఖేలో ఇండియా కోకో సెంటర్ లో శుక్రవారం సీసీ కెమెరాలు అమర్చారు. కోకో కోర్టుకు నాలుగు వైపుల నాలుగు కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి ఏ సురేష్ మాట్లాడుతూ,దేశవ్యాప్తంగా సీసీ కెమెరాల పర్యవేక్షణలో ఖేలో ఇండియా సెంటర్లు నడుస్తున్న సందర్భంగా సుల్తానాబాద్ లో కూడా సిసి కెమెరాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ఎం రవీందర్, ఖేలో ఇండియా కోకో సెంటర్ కోచ్ , మాజీ భారత కోకో జట్టు క్రీడాకారుడు గెల్లు మధుకర్ యాదవ్, పిఈటి,తమ్మనవేణి కుమార్ తో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.



# బీసీ బంద్ విజయవంతం

○కరీంనగర్ జిల్లాలో టీఆర్పీ పార్టీ రాష్ట్ర బంద్ విజయవంతం..

○బలహీన జియో తో బీసీలను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వం..

○కరీంనగర్ గీత భవన్, అలుగునూర్ చౌరస్తాలో నిరసనతో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

○బీసీల ద్రోహి రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని రాష్ట్ర పార్టీ కార్యదర్శి అఖిల్ పాషా డిమాండ్..

**కరీంనగర్ అక్టోబర్ 10,( జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టి కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా బిసి రిజర్వేషన్స్ 42% అమలు చెస్తా అన్న విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రేస్ ప్రభుత్వం కుట్ర పురితంగా వ్యవరించిందని, దానికి నిరసనగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న గారి పిలుపు మేరకు కరీంనగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కరీంనగర్ గీత భవన్ చౌరస్తా మరియు అలుగునూర్ చౌరస్తాలో నిరసన తెలిపి సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం బంద్ విజయవంతం చేయాలని రోడ్ల పైన బైఠాయించి ధర్నాలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టి రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మట్లాడుతూ కాంగ్రేస్ పార్టీ బిసిలపై కపట ప్రేమ చూపిస్తుందని మరోసారి నిరుపన అయినది, తెలంగాణలో స్థానిక ఎన్నికల్లో బిసిలకు 42% రిజర్వేషన్స్ కల్పిస్తామని కాంగ్రేస్ పార్టి ఎన్నికల సమయంలో కామరెడ్డి డిక్లరేషన్ ప్రకటించి బలహీన జియో నెంబర్ 9 ద్వారా బిసిలకు నోటి కాడ బువ్వ పెట్టినట్టు రేవంత్ రెడ్డి నటించి పెట్టిన బువ్వను తినే సమయంలో మరో రెడ్డితో కోర్టుల్లో కేసులు వేయించి గుంజుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్టంలో కాంగ్రెస్, బిజెపి, బీఆర్ఎస్ ఈ మూడు పార్టీలు అధిపత్యవర్గ పార్టిలే అని తెలంగాణ రాజ్యాధికార పార్టితోనే బిసిలకు న్యాయం జరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాజ్యాధికార పార్టి బిసి ఎస్సి, ఎస్టి, మైనర్టి అగ్రవర్ణ పేదలను కలుపుని అధికారంలోకి వస్తాం అని తెలంగాణలో బిసి ముఖ్యమంత్రిని చేసుకుంటామని అన్నారు. బీసీల ద్రోహి రేవంత్ రెడ్డి బీసీల ఓట్లతో గద్దెనెక్కి తెలంగాణలో బీసీ ప్రజల పట్ల వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. బహుజనులవాట 96% ఉందని, 4% మాత్రమే అగ్రవర్ణాలదని తెలుకొని రాజకీయాల్లో ఉండాలని తెలిపారు. బీసీ రాజ్యాధికారం సాదించేవారకు బీసీ ముఖ్యమంత్రిని చేసుకునే వరకు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో బీసీ రాజ్యాధికార పార్టీ పనిచేస్తుందని అన్నారు. బీసీలకు సరైన న్యాయం చేయని బీసీల ద్రోహి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని అఖిల్ పాషా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు భుత్కూరి మధు, శివరాత్రి మోహన్, బుర్ర అశోక్, దురుశెట్టి చెందు, నేరేళ్ళ శ్రీకాంత్, సిరిసిల్ల అంజయ్య, గుండ సాయి, మంథని శ్రీకాంత్, అరుణ్, బుర్ర మల్లేశం, వెంకటేష్, చామన పెల్లి లక్ష్మీ, శంకరా చారి, జింక లావణ్య, ఎగుర్ల రమేష్, సులేమన్, జడగల శ్రీనివాస్, మాచర్ల అక్షయ్ తదితరులు పాల్గోన్నారు.









## ప్రజలను మోసగించేందుకే బీసీ రిజర్వేషన్లు

**చొప్పదండి, అక్టోబర్ 10( జనం సాక్షి ):** బీసీ రిజర్వేషన్ల పేరుతో తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బిజెపి పార్టీ అధ్యక్షుడు మొగిలి మహేష్ ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ బిసి మోర్చా మండల అధ్యక్షులు పెద్ది వీరేశం అధ్యక్షతన నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో ఆయన మాట్లాడారు . కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల విషయంలో శాస్త్రీయ పద్ధతిలో కాకుండా ఇష్టం వచ్చినట్టుగా వివరించడం వల్లే హైకోర్టు స్టే ఇచ్చిందని ఈ తీర్పునకు కాంగ్రెస్ సర్కారే పూర్తి బాధ్యత వహించాలన్నారు .కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనియెడల రానున్న ఎన్నికలలో బిసి సమాజం కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెబుతుందని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మాజీ ఎంపిటిసి తోట కోటేష్ , మాజీ ఉపసర్పంచ్ బైరవని కిట్టు గౌడ్ ,తాటికొండ కుమార్ ,ఏముండ్ల రవి ,ఎడ్ల సురేష్ , తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ వడ్ల కొనుగోలుపై సిబ్బందికి శిక్షణ



**నాగిరెడ్డిపేట,అక్టోబర్ 10 జనం సాక్షి..** .ఎల్లారెడ్డి మండలంలోని మీసన్ పల్లి రైతు వేదికలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట్,నిజాంసాగర్ మూడు మండలాలకు ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్కు సంబందించిన 43 వడ్ల కొనుగోలు సెంటర్ల కమిటీ మెంబెర్స్కు మరియు బుక్ కిపర్లకు మరియు ట్యాబు ఆపరేటర్,సెంటర్ ఇంచార్జిలకు వడ్ల కొనుగోలు సెంటర్లో కావాల్సిన ఇన్ఫ్రాస్ట్రక్చర్ గురించి మరియు హమాలీల గురించి ధ్యానం బస్తాల గురించి సెంటర్ నిర్వహణ పై సలహాలు,సూచనలు గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ యొక్క శిక్షణ కార్యక్రమనికి ముఖ్య అతిగా డిఆర్డిఓ సురేందర్ మరియు అగ్రికల్చర్ ఏడి.మధుశ్రీ,ఏవో నాజిమ్ ఏపీఎంలు రాంనారాయణ్ గౌడ్,ప్రసన్న రాణి,ఎంఎస్ అధ్యక్షులు పావని మరియు సీసీలు వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## సీతంపేట గ్రామపంచాయతీలో జరిగిన అవినీతిపై డి ఎల్ పి ఓ విచారణ..

**జమ్మికుంట, అక్టోబర్ 10 (జనం సాక్షి)** ఇల్లందకుంట మండలం సీతంపేట గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పలు అభివృద్ధి పనులలో తాజా మాజీ సర్పంచ్ మూడెత్తుల వెంకటస్వామి అవినీతికి పాల్పడ్డాడని తాజా మాజీ ఎంపీటీసీ సభ్యులు తెడ్ల ఓదెలు గత నెల 22న జిల్లా కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు మేరకు శుక్రవారం డివిల్ పిఓ పాత శ్రీనివాస్ సీతంపేట గ్రామంలో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఎంపీటీసీ సభ్యుడు తెడ్ల ఓదెలతో పాటు పలువురు వార్డు సభ్యుల నుండి అవినీతి ఆరోపణలకు సంబంధించిన పలు వివరాలను సేకరించారు.అనంతరం తాజా మాజీ సర్పంచ్ వెంకటస్వామి నుండి అవినీతి ఆరోపణలపై వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా డివిల్ పిఓ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డి పి ఓ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి ఆరోపణలపై విచారణ చేపట్టడం జరిగిందన్నారు. క్షేత్రస్థాయిలో అవినీతి ఆరోపణల వివరాలను సైతం పరిశీలించడం జరిగిందన్నారు.గ్రామపంచాయతీ రికార్డులను సీజ్ చేశామని పూర్తిస్థాయిలో రికార్డును పరిశీలించిన మీదట నివేదికను జిల్లా కలెక్టర్, డిపిఓ కు అందజేయనున్నట్లు ఆయన చెప్పారు.







## అదిలాబాద్ నిర్మల్ జిల్లాల అబ్జర్వర్ గా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (జనం సాక్షి)** అదిలాబాద్ నిర్మల్ జిల్లాకు పిసిసి అబ్జర్వర్ గా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డిని నియమిస్తూ పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. కామారెడ్డి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డికి అదిలాబాద్ నిర్మల్ టీపీసీసీ నూతన కమిటీలు ఏర్పాటు చేసే బాధ్యతలను అప్పగించారు. పార్టీ కార్యక్రమాలను సమన్వయం చేయాలని ఆయనకు సూచించారు.

## జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు

**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 10 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జోనల్ స్థాయి అండర్ 14, 17 బాలుర బాలికల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు పెద్ద కొడప్గల్, పిట్లం, నిజాంసాగర్ మండలాల నుంచి క్రీడాకారులు జోనల్ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను 13వ తేదీన నిర్వహించే జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మండల అధికారి ప్రవీణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు కమల, ఫిజికల్ డైరెక్టర్లుధర్మేందర్, సత్యం, వివిధ మండలాల నుంచి విచ్చేసిన డైరెక్టర్లు ఉన్నారు.

